బీఎల్వో విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి


ఇబ్రహీంపట్నంలో తహసీల్దార్‌కు వినతి..


జగిత్యాల రూరల్ మండల ఎంపీవోకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

జగిత్యాలరూరల్: పంచాయతీ కార్యదర్శులకు బీఎల్వోలు విధులు కేటాయించడం సరికాదని, తమకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీవోలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఓటరు జాబితాలో ఇప్పటి వరకు బీఎల్వోలుగా అంగన్‌వాడీలు పనిచేస్తున్నారని, కానీ జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులకు కూడా విధులు వేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజిరెడ్డి, కిరీటి, మహేశ్, ప్రసన్న, సరిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లనే కొనసాగించాలి

బుగ్గారం: బీఎల్వో విధుల నుంచి అంగన్‌వాడీ టీచర్లను తప్పించి పంచాయతీ కార్యదర్శులకు విధులు అప్పగించడం సరికాదని గ్రామ కార్యదర్శులు అన్నారు. ఈ మేరకు మండలంలోని కార్యదర్శులు మంగళవారం తహసీల్దార్ మాజిద్‌కు వినతిపత్రం అందించారు. ఇప్పటికే పలు విధులతో అధిక పనిభారం కలిగిన తమకు బీఎల్వో విధులతో మరింత భారం పడుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సిబ్బందినే బీఎల్వోలుగా కొనసాగించాలని కోరారు.

ఇబ్రహీంపట్నం: పంచాయతీ కార్యదర్శులకు బీఎల్వో డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ ప్రసాద్‌కు, ఎంపీవో చంద్రశేఖర్‌కు పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎల్వో డ్యూటీలు అప్పగించడం సరికాదని, గ్రామాల్లో పారిశుధ్య పనులు, ఉపాధి హామీ పనులు చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు రాకేశ్, రాజశేఖర్, ప్రసాద్, మనోజ్, సరిత, రాణి, రవళి, నిరోష తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

జగిత్యాల/మెట్‌పల్లి/కథలాపూర్/పెగడపల్లి/ధర్మపురి/మల్యాల/మల్లాపూర్/కొండగట్టు/మేడిపల్లి: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జగిత్యాలలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొడిమ్యాలలో నాయకుల నివాళి


మెట్‌పల్లిలో...


పెగడపల్లిలో..


కథలాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు


ధర్మపురిలో..


మల్లాపూర్‌లో..

బీఎల్‌వోలు ఓటరు నమోదు చేపట్టాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ రవి కిరణ్

మేడిపల్లి: బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్‌వో)లు ప్రతీ ఇంటికి వెళ్లి ఓటరు నమోదు చేపట్టాలని భీమారం మండల తహసీల్దార్ గోలి రవి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఆఫీసర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడతూ బీఎల్‌వోలు ప్రతీ ఇంటికి వెళ్లి 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, ఎవరైనా చనిపోతే వారి పేర్లు ఓటర్లు లిస్టు నుంచి తొలగించాలని సూచించారు. 9 సెప్టెంబర్ లోపు ఓటర్ సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలోఆర్ఐ రాజారాం,సీనియర్ అసిస్టెంట్ మంగ్యా నాయక్, జూనియర్ అసిస్టెంట్ రమేశ్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కథలాపూర్: బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటా తిరిగి ఓటరు సర్వే చేయాలని నియోజకవర్గ శిక్షణాధికారి యాదగిరి అన్నారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల బీఎల్వోలకు ఓటరు సర్వేపై మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఓటరు జాబితా ఆధారంగా ఇంటింటికీ వెళ్లి వలస వెళ్లినవారి వివరాలు, చనిపోయిన వారి వివరాలు సేకరించాలన్నారు. 18 ఏళ్లు నిండినవారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్ పాల్గొన్నారు.

మల్లాపూర్: బీఎల్వోలు ఓటర్ లిస్టుతో ఇంటింటి సర్వే చేపట్టి మార్పులు, చేర్పులపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని తహసీల్దార్ వీర్సింగ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ఈవీఎం, వీవీ ప్యాట్లపై ఆయన అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఆర్ఐ సురేష్, బీఎల్వోలు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం ఎన్నికలకు భారీగా నామినేషన్లు

జగిత్యాలజోన్: జిల్లా రెడ్డి సంఘం ఎన్నికలు సెప్టెంబర్ 1న జరుగనుండగా, నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. 42 నామినేషన్లు దాఖలయినట్లు ఎన్నికల అధికారి నర్సింహారెడ్డి తెలిపారు. అధ్యక్ష పదవికి అన్నాడి మనోహర్ రెడ్డి, కొప్పెర వెంకట్ రెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, కాటిపెల్లి మునీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పదవికి సంత గౌతమ్ రెడ్డి, కన్నవేని మల్లారెడ్డి, నిమ్మల శేఖర్ రెడ్డి, కిష్టంపేట రాంచందర్ రెడ్డి, కందుల జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్ష పదవికి ఎల్లాల రాజిరెడ్డి, గడ్డం రాజిరెడ్డి, నాగిరెడ్డి రజిత, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పదవికి అయిల్నేని ప్రియాంక, వేముల విక్రమ్ రెడ్డి, కుంట తిరుమల్ రెడ్డి, కొంగరి శ్రీనివాస్ రెడ్డి, వెల్మ నవీన్ రెడ్డి, గూడ రమేష్ రెడ్డి, కోశాధికారి పదవికి నేరేళ్ల భూమరెడ్డి, సురకంటి శ్రీనివాస్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. కార్యవర్గ సభ్యుల పదవికి 22 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

317 జీవో బాధిత టీచర్లకు న్యాయం చేయాలి

జగిత్యాల: 317 జీవో బాధిత టీచర్లకు న్యాయం చేయాలని తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరేందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య అన్నారు. మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ఉపాధ్యాయులను వెంటనే తమ జిల్లాలకు పంపాలని, ప్రాథమిక హెచ్ఎంల పోస్టులను మంజూరు చేసి బీఈడీ, డీఎడ్ చేసిన సెకెండరీ గ్రేడ్ వారితో కామన్ సీనియర్‌తో భర్తీ చేయాలన్నారు. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎంలు జయమ్మ, శ్రీలత, రజాక్, శ్రీనివాస్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు


గంగాజలాలతో ఆలయానికి వస్తున్న భక్తులు


ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం ఆత్మనగర్‌లో రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం గౌడ కులస్తులు డప్పుచప్పులు,పోతరాజుల విన్యాసాల మధ్య విగ్రహాన్ని నూతన ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. గంగజలాలతో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కోరుట్ల: పట్టణంలోని పురాతన వేంకటేశ్వర ఆలయంలో సోమవారం లక్ష్మీదేవి, విష్వక్సేన, అంజనేయ నూతన ఆలయాల విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, తిరుమల గంగాధర్, కొంతం రాజం,పాల్గొన్నారు.

వారంలో అర్హులైన వారందరికీ రుణమాఫీ

ఇబ్రహీంపట్నం: రైతు రుణమాఫీ అర్హులైన అందరికీ వారం లోగా వస్తుందని, రైతులు ఆందోళన పడవద్దని, రుణమాఫీపై రైతులకు పలు సూచనలను, సందేహాలను వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు వివరించారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు వరి పంటలో చేపట్టవల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజ్‌కుమార్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

బండలింగాపూర్‌లో రైతునేస్తం

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌లో రైతునేస్తం నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో శాస్త్రవేత్త డాక్టర్ సయ్యద్‌బాషా వరిపంటలో యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ లావణ్య,మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈవోలు,రైతులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికుల ఆందోళన


ఆందోళన చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు

జగిత్యాలఅగ్రికల్చర్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట కార్మికులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. టీజీ యూఈఈయూ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేసి, ఎస్ఈ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆర్టిజన్స్‌కున్న విద్యార్హతలను బట్టి రెగ్యులర్ పోస్టుకు ఎంపిక చేయాలని కోరారు. ఆర్టిజన్లను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ఆందోళన మరింత ఉధృతం చేయనున్నట్లు చెప్పారు.

క్లుప్తంగా

దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం


తనిఖీ చేస్తున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల: పట్టణంలో 75 మైక్రాన్‌ల మందం కన్నా తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను పలు షాపుల నుంచి స్వాధీనం చేసుకుని రూ. 3వేలు జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ రోడ్లపైన చెత్త వేస్తే రూ. వేయి జరిమానా విధిస్తామన్నారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో డీఏవో తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న డీఏవో శ్రీవాణి

పెగడపల్లి:మండలంలోని రాజరాంపల్లి, అయితిపల్లి గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయాధికారి శ్రీవాణి మంగళవారం తనిఖీ చేపట్టారు. ఎరువుల నిల్వలు, వాటి నాణ్యత, బిల్లు బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని సూచించారు. సహకార సంఘాలతో పాటు ప్రైవేటు డీలర్ల వద్ద కూడా అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆమె వెంట ఏఈవోలు పవన్, నవీద్ ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి


మాట్లాడుతున్న అధ్యాపకులు

జగిత్యాల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. మస్కిటో డేను పురస్కరించుకుని మంగళవారం కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలతో మలేరియా, చికెన్‌గున్యా, వంటి వ్యాధులు వస్తాయని, వీటిని నివారించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల వ్యాధులు వస్తాయని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు సంగీతరాణి, నీరజ, చంద్రయ్య, ప్రమోద్‌కుమార్, వరప్రసాద్, వాసవి, రామచంద్రన్, సుజాత, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ


ర్యాలీలో హిందూ ఐక్యవేదిక సభ్యులు

ఇబ్రహీంపట్నం: బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా, కోల్‌కత్తాలో ప్రభుత్వ వైద్యశాల డ్యూటి డాక్టర్ అఘాయిత్యం చేసి, హత్య చేసిన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

కొండగట్టు: ప్రభుత్వం ప్రతీ రైతుకు రెండు లక్షల రుణాన్ని వెంటనే మాఫీ చేయాలని కొడిమ్యాల మండల బీజేపీ అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కొడిమ్యాలలో మాట్లాడారు. మూడు విడతల్లో రైతులందరికీ రుణమాఫీ కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. 25 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పెగడపల్లి: మండలంలోని నామాపూర్ ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను అధికారులు పూడ్చి వేయించారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారని మంగళవారం సాక్షిలో వార్త ప్రచురితమైంది. ఈ మేరకు స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు గుంతల్లో కంకర పోయించి పూడ్చి వేయించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసి, సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి స్పందన

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో గర్ల్స్ హాస్టల్‌లో ఏఎన్ఎం, వంట సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో గాయత్రి తెలిపారు. ఏఎన్ఎం పోస్టు ఒకటి, హెడ్‌కుక్ రెండు, అసిస్టెంట్ కుక్ ఒకటి పోస్టులు ఉన్నాయని, అనుభవం కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను ధరూర్ క్యాంప్‌లోని కేజీబీవీలో ఈ నెల 23 లోగా అందించాలన్నారు. ఇతర వివరాల కోసం స్పెషల్ ఆఫీసర్ కె. మధులత 85220 80903 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జగిత్యాల: ధరూర్ క్యాంప్‌లో కేజీబీవీలో స్వీపర్ కమ్ స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో గాయత్రి తెలిపారు. 23వ తేదీలోగా కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. స్వీపర్ పోస్టుకు 7వ తరగతి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివరాలకు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె.మధులత 85220 80903 సంప్రదించాలని కోరారు.

జాతీయ అవార్డులకు దరఖాస్తు గడువు పొడిగింపు

జగిత్యాల: జిల్లాలో వివిధ రంగాల్లో ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సాంస్కృతి, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ప్రతిభ చూపిన 6–18 ఏళ్లలోపు బాలబాలికలకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తుల గడువు పెంచినట్లు జిల్లా సంక్షేమాధికారి నరేశ్ తెలిపారు. దరఖాస్తు గడువు ఆగస్టు 31 వరకు పొడగించినట్లు కేంద్ర శిశు సంక్షేమ శాఖ తెలిపిందని, ఆన్‌లైన్‌లో WWW.AWARDS.GOV.IN దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9885 497287 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

• **ఎస్సైని కలిసిన మాజీ సర్పంచులు**

కోరుట్ల రూరల్: కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్సై ఐ. శ్రీకాంత్‌ను మండలంలోని పలువురు మాజీ సర్పంచులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. శాంతి భద్రత విషయంలో తమ సహకారం ఎల్ల వేళలా ఉంటుందని ఎస్సైకి వివరించారు. కార్యక్రమంలో వంతడుపుల అంజయ్య, దుంపాల రాజనర్సయ్య, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

• **ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోవాలి**

సారంగాపూర్: 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందని వినియోగదారులు మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ట్రాన్స్‌కో ఏడీఈ హరీశ్ తెలిపారు. బిల్లు మాఫీ కానివారికి మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, వినియోదారులు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట ట్రాన్స్‌కో ఏఈలు సతీష్, శ్రీనివాస్ ఉన్నారు.

• **జేఎన్టీయూలో ఓరియంటేషన్ ప్రోగ్రాం**

కొండగట్టు: కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి.ప్రభాకర్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, సౌకర్యాల గురించి, సాంకేతిక విద్య, పరీక్షల నిబంధనలు, హాస్టల్ వసతి సౌకర్యాలు, కళాశాలలో విద్యార్థులు పాటించాల్సిన విధి విధానాల తీరు తల్లిదండ్రుల బాధ్యతలను గురించి వివరించారు. కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

• **చెక్కులు పంపిణీ**

మేడిపల్లి: మండలంలోని కట్లకుంటలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. గుడిపల్లి లక్ష్మణ్, గడ్డం గోపాల్ రెడ్డి, గుండ సాంబయ్యకు చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నూతిపెల్లి భూమయ్య, పన్నాల లావణ్య, మిట్టపల్లి రమేశ్‌రెడ్డి,షేక్ అహ్మద్, నరేందర్, లింబాద్రి పాల్గొన్నారు.

• **అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు**

ఇబ్రహీంపట్నం: అనుమతి లేకుండా మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ప్రసాద్ హెచ్చరించారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్‌కు రూ. 25వేల జరిమానా, ట్రిప్పర్‌కు రూ. 1 లక్ష జరిమానా విధించబడునని, 2వ సారి పట్టుబడితే వాహనాన్ని కేసు నమోదు చేసి, కోర్టుకు అప్పగిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శుల అనుమతితో ఆ గ్రామపరిధిలోనే ఇసుకను రవాణా చేసుకోవచ్చని తెలిపారు.

• **25 న వాల్మీకి ఆవాసం నూతన భవనం ప్రారంభం**

జగిత్యాల: సేవాభారతి ఆధ్వర్యంలో పట్టణంలోని వాల్మీకి ఆవాసం నూతన భవన ప్రారంభం ఈనెల 25 న నిర్వహిస్తున్నట్లు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ రానున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ్ చాలక్ ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు భీమనాతి శంకర్ తెలిపారు. మంగళవారం ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆవాసం అధ్యక్ష, కార్యదర్శులు జిడ్డె పురుషోత్తం, మన్మథరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

• **విద్యుదాఘాతంతో పాడిగేదెలు మృతి**

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ ఎస్సీ కాలనీలో మంగళవారం విద్యుత్‌షాక్‌తో రెండు పాడిగేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన మద్దెల లక్ష్మి, గడ్డం మల్కయ్యకు చెందిన పాడిగేదెలు నీటిలో విద్యుత్ పోల్ ఉండటంతో విద్యుత్ పోల్‌కు షాక్ తగిలి రెండు అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

• **పోస్టర్లు ఆవిష్కరణ**

జగిత్యాలజోన్: ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్ పోస్టర్‌ను జగిత్యాల కోర్టు ఆవరణలో మంగళవారం న్యాయవాదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

• **మహాసభ పోస్టర్..**

ఇబ్రహీంపట్నం: రాష్ట్రీయ మూల్ నివాసీ సంఘ్ 11 రాష్ట్ర మహాసభలు వచ్చే నెల 1న సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ భవన్‌లో జరుగనున్నట్లు బీఎస్పీ నాయకులు తెలిపారు. మండలంలోని వర్షకొండలో మంగళవారం మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాంబ్ సేఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య, బీఎస్పీ నాయకులు గుజ్జెరి ప్రకాష్, దోమకొండ రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

• **కరపత్రాల ఆవిష్కరణ**

మెట్‌పల్లి: పట్టణంలోని వీఆర్ఎం గార్డెన్‌లో వచ్చే నెల 1న సమరసతా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సామాజిక సమరసతా వేదిక కన్వీనర్ బెజ్జారపు మురళీ తెలిపారు. మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో తుక్కారాం, మాదస్తు లక్ష్మి, అసూరి జ్యోతి, కొండ్లెపు శ్రీనివాస్, మర్రి భాస్కర్, గుంటుక గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.